# ప్రజా పాలనకు రంగం సిద్ధం

- నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ
- కూకట్‌పల్లి జోన్‌లో 88.. జంట సర్కిళ్లలో 44 సెంటర్లు
- ఒక్కో సెంటర్‌లో 9మంది సిబ్బంది


కూకట్‌పల్లి జంట సర్కిళ్ల కార్యాలయంలో ప్రజా పాలనపై సమీక్షలో ఎమ్మెల్యే కృష్ణారావు, నోడల్ ఆఫీసర్లు, అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 27 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమానికి అధికారులు రంగం సిద్ధం చేశారు. కాలనీలు, బస్తీలలో నివసిస్తున్న ప్రజల్లో అర్హులైన వారిని గుర్తించి ప్రజా సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా నేటినుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి జంట సర్కిళ్ల కార్యాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నోడల్ ఆఫీసర్లు, సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మరోవైపు జోన్ పరిధిలోని ఐదు సర్కిళ్లలో ప్రజా పాలనను ప్రారంభించే దిశగా జడ్సీ మమత ఆయా సర్కిళ్ల అధికారులతో సమీక్ష నిర్వహించి వార్డుల వారీగా దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేక సెంటర్లను గుర్తించారు. నేటినుంచి జనవరి 6 వరకు (డిసెంబర్ 31, జనవరి 1 తేదీలు మినహా) ఆయా కేంద్రాలలో దరఖాస్తులను స్వీకరించనున్నారు.

**కూకట్‌పల్లి జోన్‌లో 88, జంట సర్కిళ్లలో 44 సెంటర్లు..**

కూకట్‌పల్లి జోన్ పరిధిలో మూసాపేట, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిళ్లు ఉన్నాయి. ఐదు సర్కిళ్లలో కలిపి 22 వార్డులుండగా.. ఒక్కొక్క వార్డుకు నాలుగు కేంద్రాల చొప్పున జోన్‌లో మొత్తం 88 సెంటర్లలో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఒక్కో సెంటర్‌లో ఒక టీమ్ లీడర్‌తో పాటు 8మంది సభ్యులు ఉంటారు. ప్రభుత్వ ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులతో పాటు ప్రజా సమస్యలపై కూడా దరఖాస్తులు స్వీకరిస్తారు. కూకట్‌పల్లి జంట సర్కిళ్లలో 11 వార్డులకు గాను 44 సెంటర్లలో దరఖాస్తులు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు. వార్డుల వారీగా

**సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోండి..**

ప్రభుత్వ ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రజా పాలన పేరుతో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరారు. బుధవారం సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరినుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. దరఖాస్తు ప్రక్రియలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలంతా బాధ్యతగా దరఖాస్తులు చేసి రసీదులు స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్లు, డీసీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**మూసాపేట సర్కిల్‌లో...**

| వార్డు | దరఖాస్తులు స్వీకరించే సెంటర్లు |
|---|---|
| కేపీహెచ్‌బీ కాలనీ | : కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ వార్డు కార్యాలయం, 4వ ఫేజ్ మహిళా మండలి, 7వ ఫేజ్ కమ్యూనిటీ హాల్, 9వ ఫేజ్ మహిళా మండలి భవనం |
| బాలాజీనగర్ | : ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్, వివేక్‌నగర్ కమ్యూనిటీహాల్, సేవాలానగర్ కమ్యూనిటీ హాల్, కేపీహెచ్‌బీ కాలనీ భువనవిజయం గ్రౌండ్ కమ్యూనిటీ హాల్ |
| అల్లాపూర్ | : పర్వత్‌నగర్ మినీ ఫంక్షన్ హాల్, గాయత్రినగర్ సీనియర్ సిటిజన్ భవనం, వీవీనగర్ వార్డు కార్యాలయం, రామారావునగర్ కమ్యూనిటీ హాల్ |
| మూసాపేట | : మూసాపేట వార్డు కార్యాలయం, భరత్‌నగర్ రాయలసీమ గ్రౌండ్, పీఆర్‌నగర్ యోగా సెంటర్, మోతీనగర్ వార్డు కార్యాలయం |
| ఫతేనగర్ | ఫతేనగర్ వార్డు కార్యాలయం, భరత్‌నగర్ పార్కు బిల్డింగ్, భగత్‌సింగ్ పార్కు కమ్యూనిటీ హాల్, ఇందిరాగాంధీపురం ఫంక్షన్ హాల్ |

**కూట్‌పల్లి సర్కిల్‌లో...**

| వార్డు | దరఖాస్తులు స్వీకరించే సెంటర్లు |
|---|---|
| ఓల్డ్ బోయిన్‌పల్లి | : బోయిన్‌పల్లి గంగపుత్ర సంఘం, వార్డు కార్యాలయం, మోడల్ మార్కెట్, అంజయ్యనగర్ కమ్యూనిటీ హాల్ |
| బాలానగర్ | : శ్రీశ్రీనగర్ కమ్యూనిటీ హాల్, ఫిరోజ్‌గూడ కమ్యూనిటీ హాల్, సీబీఆర్ కమ్యూనిటీ హాల్, రాజుకాలనీ కమ్యూనిటీ హాల్ |
| కూకట్‌పల్లి | : అస్బెస్టాస్ మహిళా మండలి బిల్డింగ్, కూకట్‌పల్లి వార్డు ఆఫీస్, పాపిరెడ్డినగర్ మోడల్ మార్కెట్, శేషాద్రినగర్ కమ్యూనిటీ హాల్ |
| వివేకానందనగర్ | : మాధవరంనగర్ మ్యూనిటీ హాల్, వెంకటేశ్వరనగర్ పీజేఆర్ ఫంక్షన్ హాల్, ఆర్‌పీ కాలనీ కమ్యూనిటీ హాల్, బాగ్‌అమీర్ వార్డు కార్యాలయం |
| హైదర్‌నగర్ | : హెచ్‌ఎంటీ హిల్స్ కమ్యూనిటీ హాల్, హైదర్‌నగ్ వార్డు ఆఫీస్, రామ్‌నరేశ్‌నగర్ కమ్యూనిటీ హాల్, హెచ్‌ఎంటీ శాతవాహన కమ్యూనిటీ హాల్ |
| ఆల్విన్‌కాలనీ | : ఆల్విన్‌కాలనీ వార్డు కార్యాలయం, దత్తాత్రేయ కాలనీ సాయిబాబా టెంపుల్, ఆల్విన్‌కాలనీ 2వ ఫేజ్ కమ్యూనిటీ హాల్, పీజేఆర్‌నగ్ కమ్యూనిటీ హాల్ |

## భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లందరికీ కృతజ్ఞతలు


సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారావుకు జ్ఞాపికను బహూకరిస్తున్న కాలనీవాసులు, చిత్రంలో కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలానగర్, డిసెంబర్ 27 : కూకట్‌పల్లి ఎమ్మెల్యేగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి శంకర్‌ఎన్‌క్లేవ్‌లో కాలనీవాసులు ఏర్పాటు చేసిన అభినందన సభ సమావేశానికి ఆయనతో పాటు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో నరేందర్‌గౌడ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్, బల్వంత్‌రెడ్డి, సయ్యద్ ఎజాజ్, హరినాథ్, మన్నే ఉదయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నేటినుంచి ప్రభుత్వ పథకాలకు ధరఖాస్తుల ఆహ్వానం తెలంగాణ ప్రభుత్వం నేటి నుంచి అభయ హస్తం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. నేటి నుంచి ప్రజా పాలన దరఖాస్తులు చేసుకోవాలని కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలకు ఆయన సూచించారు. మహాలక్ష్మి పథకం, రైతుభరోసా పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇళ్ళు పథకం, గృహజ్యోతి పథకం, చేయూత పథకాల కోసం అర్హులైన ప్రజలు ధశరఖాస్తులు చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

## డిసెంబర్ 31రాత్రి బాలానగర్ ఫ్లైఓవర్ మూసివేత

బాలానగర్, డిసెంబర్ 27 : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల నేతృత్వంలో బాలానగర్‌లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నట్లు బాలానగర్ ట్రాఫిక్ సీఐ నరహరి పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ప్రజా ప్రయోజనాల కోసం ఆంక్షలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 31 రాత్రి 10 గంటల నుంచి 1వ తేదీ ఉదయం 5 గంటల వరకు బాబుజగ్జీవన్‌రాం (బాలానగర్) ఫ్లైఓవర్ మూసివేయనున్నట్లు ఆయన తెలిపారు. క్యాబ్, ట్యాక్సీ, ఆటోరిక్షాల డ్రైవర్లు ఖచ్చితంగా యూనిఫాం ధరించాలని అన్ని డాక్యుమెంట్లు తమ వద్ద ఉంచుకోవాలని తెలిపారు. క్యాబ్ డ్రైవర్లు ఎట్టి పరిస్థితులలో కూడా ట్రిప్‌ను రద్దు చేయరాదని, రద్దు చేస్తే మోటారు వాహనాల చట్టం 1988లోని సక్షన్ 178 ప్రకారం ఉల్లంఘించిన వారికి రూ. 500లు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 31 రోజున విధిగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో నిర్వహిస్తామని తెలిపారు.

## బడ్జెట్ స్కూల్స్ సమస్యలు పరిష్కరించాలి

దుండిగల్,డిసెంబర్27: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బడ్జెట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండలం రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. ఈ మేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేఎం.ప్రతాప్‌గౌడ్, యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కేపీ.విశాల్‌గౌడ్‌లను కుత్బుల్లాపూర్‌లోని వారి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బడ్జెట్ పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకు వెళ్లి పరిష్కరించాలని కోరగా ప్రతాప్‌గౌడ్, విశాల్‌గౌడ్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ పెద్దల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండలం రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ చైర్మన్ పీ.శివయ్య, అధ్యక్షులు వరప్రసాద్, ప్రధానకార్యదర్శి మహేశ్‌కుమార్, ముఖ్యసలహాదారులు శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్, మల్లేశం, పాఠశాలల కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి సేవలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ


ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్,డిసెంబర్27: అయ్యప్పస్వామి కృపాకటాక్షంతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే వివేకానంద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వేర్వేరు ప్రాంతాలల్లో జరిగిన అయ్యప్పస్వామి పడిపూజ, ఇరుముడి పూజా కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్ గణేశ్‌నగర్‌లో జరిగిన అయ్యప్పస్వామి మహాపడిపూజలో ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ శేషగిరి, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణతో కలిసి పాల్గొనగా, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, మల్లంపేట్‌లోని హనుమాన్ దేవాలయంలో జరిగిన అయ్యప్పస్వాముల ఇరుముడి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్‌కృష్ణ, అర్కల అనంతస్వామి, మాదాసు వెంకటేశంతో పాటు అయ్యప్పమాలాదారులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మండల పూజ

బాలానగర్, డిసెంబర్ 27 : ఫతేనగర్ డివిజన్ పరిధి భరత్‌నగర్‌కాలనీలోని శ్రీఅయ్యప్ప దేవాలయంలో మండల పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. బుధవారం అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన మండల పూజా కార్యక్రమాలకు డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ హాజరయ్యారు. అదే విధంగా ఫతేనగర్ శ్రీ రామాలయంలో దత్త జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. దత్త జయంతి సందర్భంగా ఆలయంలో హోమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ హాజరై స్వామి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## హెచ్‌ఎంటీ హిల్స్ నూతన కార్యవర్గ ఎన్నిక

మియాపూర్, డిసెంబర్ 27: హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీ హిల్స్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం జరిగింది. అధ్యక్షులుగా మూర్తి, చీఫ్ వైస్ ప్రెసిడెంట్‌గా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా చక్రపాణి, ప్రధాన కార్యదర్శిగా గోపీచంద్, శ్రవణ్‌కుమార్, రాంచంద్రారెడ్డి, ప్రసాద్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మూర్తి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

ప్రజాపాలన సన్నాహక సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద్


సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, చిత్రంలో డీసీలు మల్లయ్య, నాగరాణి

దుండిగల్,డిసెంబర్27: ప్రభుత్వ సంక్షేమపథకాలు అర్హులకు దక్కేలా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు.కుత్బుల్లాపూర్‌లోని జంటసర్కిల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించడంతో మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులతో సమన్వయపర్చుకుని పనిచేయాలన్నారు. విధుల్లో ఏ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దన్నారు. ఈ నెల 28నుండి జనవరి 6వ తారీకు వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న ప్రజాపాలనలో అధికారులు ఓర్పుతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంటసర్కిల్‌ల డీసీలు మల్లయ్య, నాగరాణి, వివిధ విభాగాల అధికారులతో పాటు కార్పొరేటర్లు రావుల శేషగిరి, కూన పారిజాత గౌరీష్, బి.విజయశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం..**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసం వద్ద బుధవారం నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు, సంక్షేమసంఘాల నాయకులు, ప్రజలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహాబేగం

అల్లాపూర్,డిసెంబర్27: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగ పరుచుకోవాలని కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. బుధవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వార్డుకార్యాలయంలో సంక్షే సంఘాల అధ్యక్షలతో కార్పొరేటర్ సబీహాబేగం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధాన ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీల పథకాల దరఖాస్తుకు సంబంధించిన వివరాలను కార్పొరేటర్ వివరించారు.

## చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం..

హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని కొలను రాఘవరెడ్డి గార్డెన్స్‌లో కృతి వీవ్స్ అండ్ క్రాఫ్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను నిజాంపేట మేయర్ నీలా గోపాల్‌రెడ్డి టాలీవుడ్ నేపథ్య గాయని గాయత్రీ వేదాంతతో కలిసి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అమ్మ ఒడిలా చేనేత చల్లగా ఆదరిస్తుందన్నారు. జనవరి ఒకటవ తేదీ వరకు చేనేత ప్రదర్శన కొనసాగుతుందని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



– మియాపూర్, డిసెంబర్ 27